# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 1 | ఆగస్టు | 2025 | పేజీలు: 7




# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

జైనూర్, /సిర్పూర్ (యు), జూలై 31(ప్రజాజ్యోతి) : రేషన్ కార్డుల కోసం ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని..అనివార్య కారణాలతో రేషన్ కార్డు రాని అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం మంజూరు చేస్తుందని రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆహార భద్రత ..అదేవిధంగా సిర్పూర్ (యు )మండల కేంద్రంలోని మహాగంలో కొత్త రేషన్ కార్డు..పంపిణీ కార్యక్రమంలో పాల్గొని నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

మిగతా 2లో..




## మహిళా సంఘాల ద్వారా

# హస్తకళలకు ప్రోత్సాహకం

**జాతీయ స్థాయిలో పెంబి మండల ఆస్పిరేషన్ బ్లాక్‌కు నాల్గవ స్థానం రావడం గర్వకారణం**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

7






2

## బ్యాంకులు, ఏటీఎం, గోల్డ్‌లోన్ కార్యాలయాలలో

# అలారం వ్యవస్థ సక్రమంగా పనిచేయాలి

- ప్రజల ఆర్థిక రక్షణకై కలిసి కట్టుగా పనిచేసి నేరాల నియంత్రణకు కృషి చేద్దాం
- నెలకు ఒకసారి భద్రత అంశాలలో ఏటీఎం, బ్యాంకుల లాకర్ల వద్ద సెల్ఫ్ ఆడిట్ చేసుకోవాలి
- నగదు, బంగారం ఉండే ప్రదేశాలలో సీసీటీవీ, మోషన్స్ సెన్సార్స్, అలారం వ్యవస్థ తప్పని
- అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉన్న అలారం వ్యవస్థను వినియోగించాలి
- బ్యాంకులలో, ఏటీఎంలలో ఉన్న భద్రత అంశాలపై సమీక్ష
- పాల్గొన్న అన్ని ప్రధాన బ్యాంకుల అధికారులు సిబ్బంది

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

- ప్రజల ఆర్థిక రక్షణకై కలిసి కట్టుగా పనిచేసి నేరాల నియంత్రణకు కృషి చేద్దాం
- నెలకు ఒకసారి భద్రత అంశాలలో ఏటీఎం, బ్యాంకుల లాకర్ల వద్ద సెల్ఫ్ ఆడిట్ చేసుకోవాలి
- నగదు, బంగారం ఉండే ప్రదేశాలలో సీసీటీవీ, మోషన్స్ సెన్సార్స్, అలారం వ్యవస్థ తప్పని
- అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉన్న అలారం వ్యవస్థను వినియోగించాలి
- బ్యాంకులలో, ఏటీఎంలలో ఉన్న భద్రత అంశాలపై సమీక్ష
- పాల్గొన్న అన్ని ప్రధాన బ్యాంకుల అధికారులు సిబ్బంది
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# బ్యాంకులు, ఏటీఎం, గోల్డ్‌లోన్ కార్యాలయాలలో అలారం వ్యవస్థ సక్రమంగా పనిచేయాలి






**ఆదిలాబాద్ బ్యూరో, జులై 31, (ప్రజా జ్యోతి):** బ్యాంకులు, ఏటీఎంలు, గోల్డ్ లోన్ కార్యాలయాలలో అలారం వ్యవస్థను పటిష్టంగా సక్ర మంగా పనిచేసేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల ఆర్థిక ర క్షణకై కలిసికట్టుగా పనిచేసి నే రాల నియంత్రణకు కృషి చేద్దా మని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ పిలుపునిచ్చారు.ప్రజల ఆర్థిక రక్షణకై జిల్లా పోలీ సు లు, బ్యాంకు అధికారులతో గు రువారం పోలీసు హెడ్ క్వార్ట ర్స్ లో ఉన్నముఖ్య సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అధ్యక్షతన సంయుక్త సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని అన్ని ప్రధాన బ్యాంకుల ముఖ్య అధికారులు, రీజనల్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ ప్రజలు ఎంతగానో నమ్ముతూ బ్యాంకుల లో తమ డబ్బులు, నగదు, బంగారు ఆ భరణాలు సురక్షితంగా ఉంటా యని నమ్మి పోలీసు వ్యవస్థపై నమ్మకంతో ఉంటారని దానిని ఓమ్ము చేయకుండా కలిసికట్టు గా పనిచేస్తూ నేరాల నియంత్ర ణకు కృషి చేద్దామని జిల్లా ఎ స్పీ పిలుపు నిచ్చారు. ము ఖ్యంగా బ్యాంకు లాకర్ల లో ఏ టీఎంల వద్ద బ్యాంకు చెస్టుల లో అధునాతన సాంకేతిక పరి జ్ఞానం కలిగిన సెన్సార్ లను, సీసీటీవీ కెమెరాలను అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ అలారం వ్యవస్థ బ్యాంక్ అధికారులకు దగ్గర్లో ఉన్న పోలీసు అధికారు లకు వచ్చే విధంగా చూడాలన్నారు. నెలకు ఒకసారి ఏటీ ఎంలో వద్ద, బ్యాంకుల వద్ద, భద్రతా చర్యలు విషయంపై సెల్ఫ్ ఆడిట్ చేసుకుంటూ ప ర్యవేక్షిస్తూ ఉండాలని సూచిం చారు. రాత్రి సమయాలలో ప్ర త్యేకంగా బ్యాంకుల వద్ద ఏటీ ఎంల వద్ద గస్తీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏ టీఎంల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచించారు. అధిక మొత్తంలో నగదు తరలించే సమయంలో వీలైనంత సెక్యూరిటీ సిబ్బందిని అప్రమత్తంగా ఉండే వారిని నియ మించుకో వాలని సూచించారు. జాతీయ రహదారితో ఉన్న ఏటీఎంల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చే యడం జరిగిందని దానితో పా టు వారాంతపు సమయంలో ఎక్కువ నగదు ఉండకుండా బ్యాంకు నియమాలను అతిక్ర మించకుండా తగు చర్యలను చేపట్టాలని సూచించారు. దొం గలు నవీన పద్ధతులను ఉపయోగించడం తో మరింత అప్ర మత్తతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ప్ర స్తుత సమాజంలో సైబర్ క్రైమ్ పెరిగిపోయిన కారణంగా మో సాలకు పాల్పడుతున్న వారి అకౌంట్లను ఫ్రీజ్ చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని దీనికి జిల్లా పోలీస్ యంత్రాం గం ప్రత్యేకంగా ఒక సైబర్ క్రైమ్ బృందాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగామ్యూ ల్ అకౌంట్ ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్న కారణంగా వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటి వివరాలను ఎప్పటి కప్పుడు పోలీసు అధికారులకు చేరవేస్తూ, అందజేయాలని సూచించారు. మ్యూల్ అకౌంట్ ల సమాచారం వివిధ బ్యాంకు ల సమన్వయంతో పోలీసు అ ధికారులతో కలిసికట్టుగా ఉం టూ నేరాల నియంత్రణ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఏటీఎంలలో రెండు డివిఆర్ లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాం తాలలో ఉన్న బ్యాంకులు, ఏటీఎంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ని రంతరం ఆకస్మిక తనిఖీలు ని ర్వహిస్తూ ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అద నపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, సి హెచ్ కరుణాకర్ రావు, కె ఫణి దర్, బ్యాంకు అధికారులు సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి...)



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు. దారిద్ర్య రేఖకు దిగువనున్న నిరుపేద కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లాలో మొత్తం 8 వేల మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు లేక అనేక మంది పేద ప్రజలు రేషన్ సరుకుల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారని ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం చారిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆజ్మీర శ్యాం నాయక్, ఆసిఫాబాద్ జాయింట్ కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ లోకేశ్వర్ రావ్, జైనూర్, సిర్పూర్ (యు),మండల తహసల్దార్ లు అడ భీర్షావ్ ప్రహల్లాద్ రాథోడ్, జైనూర్ సహకార ఛైర్మెన్ కొడప హన్ను పటేల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ ముఖిద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెస్రం అంబాజీ రావ్, కనక గంగారాం, కొట్నక్ దౌలత్ రావు, అజ్జు లాల, హైదర్, ఉయిక చందన్షా, ఆత్రం దత్తు, రేషన్ కార్డు లబ్ధిదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులకు షోకాజ్ నోటీస్

### సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31(ప్రజాజ్యోతి) :** విద్యారంగాన్ని బలోపేతం చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాల తో కూడిన నాణ్యమైన విద్య ను అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భా గంగా విధుల పట్ల నిర్లక్ష్యం, అ లసత్వం వహించిన ఉద్యోగు లకు షోకాజ్ నోటీస్ లు, స్థాన చలనం లాంటి చర్యలు తీసు కోవడం జరిగిందని సమగ్ర గిరి జన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గు ప్తా తెలిపారు. గురువారం జి ల్లాలోని బోథ్ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తని ఖీ చేసి వంట మనిషి సుకుమా బాయి, కామాటి సావిత్రిబాయి లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు సి.ఆర్.టి. లాల్ సింగ్ కు స్థానచలనం చ ర్యలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్త మాట్లాడుతూ బోథ్ బాలుర వసతి గృహం విద్యా ర్థులు చేసిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠ శాలలోని స్టాక్ రిజిస్టర్లు, విద్యా ర్థుల హాజరు పట్టిక, కూరగాయలు, వంట సామాగ్రి, విద్యా ర్థులకు అందిస్తున్న మెనూ, త్రా గునీరు, మరుగుదొడ్లు, పరిస రాలను పరిశీలించి, పాఠశా ల లో మరుగుదొడ్లు సరిగా లేనం దున ఒక్కరోజులో మరమ్మత్తు లు చేయాలని ఎ.ఈ. సునీల్ ను ఆదేశించారు. ఫ్యాన్లు సరి గా రాకపోవడంతో సాయంత్రం లోగ మరమ్మత్తు చేయించాల నివ సతి గృహ పర్యవేక్షకుడు నామ్ దేవ్ ను ఆదేశించారు. వి





ద్యార్థుల పట్ల అనుచితంగా ప్ర వర్తించిన సి.ఆర్.టి. ను వేరే ప్రాంతానికి పంపించడం జరు గుతుందని తెలిపారు. విద్యా ర్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించక పోవడంతో కుక్, కామాటీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయ డం జరిగిందని తెలిపారు. వ ర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వ హించాలని, వ్యాధుల వ్యాప్తిని నివారించడంలో భాగంగా పరి సరాలను పరిశుభ్రంగా ఉంచా లని, వర్షపు నీరు నిలువ లే కుండా తొలగించాలని, విద్యా ర్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అ ర్థమయ్యే విధంగా సబ్జెక్టుల వా రీగా విద్యాబోధన చేయడంతో పాటు ప్రతి రోజు స్టోర్ రూమ్, వంటగది శుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు విద్యార్థు లకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం తర గతి గదిలో విద్యార్థులకు పా ఠ్యాంశాలు బోధించి సబ్జెక్టుల వారీగా విద్యార్థుల పఠన సా మర్థ్యాల ను పరీక్షించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, అధ్యాపకు లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో జరిగే మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూలై 31(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లో ఆగస్టు 3న జరిగే ఏఐసిసి జాతీయ ఉపాధ్యక్షురాలు తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని శాసనసభ్యులు రాష్ట్ర కార్యదర్శి వెడమ బొజ్జు పటేల్ రాష్ట్ర కార్యదర్శిలు జిల్లాల పరిశీలకులు రాంభూపాల్ వెంబటి రాజేశ్వర్‌లతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అన్నారు తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేశ్వర్ గౌడ్ తో కలిసి జనహిత పాదయాత్రను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి చేయనున్నానన్నారు, మీనాక్షి నటరాజన్ ఆగస్టు 3, 4తేదీలలో నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ పట్టణంలో జరిగే జనహిత పాదయాత్ర వివరాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఎంబడి రాజేశ్వర్, రాంభూపాల్ లతో కలిసి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తొ గురువారం ఖానాపూర్లో రూట్ మ్యాప్ వివరాలను వెల్లడించారు. 3 న సాయంత్రం మీనాక్షి నటరాజన్ జగిత్యాల జిల్లా మీదుగా నిర్మల్ జిల్లాలోని బాదన్ కుర్తి సుర్జాపూర్, మస్కాపూర్ మీదుగా ఖానాపూర్ పట్టణానికి చేరుకుంటారని అన్నారు. పట్టణంలోని న్యూ బస్టాండ్ శాంతినగర్ మీదుగా రాజీవ్ గాంధీ చౌరస్తాకు చేరుకొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తారని అన్నారు. అలాగే స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా తెలంగాణ తల్లి చౌరస్తాకు చేరుకొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని అన్నారు. రాత్రి ఖానాపూర్‌లోనే బస చేసి 4న ఉదయం ఖానాపూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పోలీస్ స్టేషన్ మున్సిపల్ ప్రాంతాలలోని పలుచోట్ల జరిగే శ్రమదానంలో పాల్గొంటారని అన్నారు. అనంతరం స్థానిక జెకె గార్డెన్లో జరిగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుపై దశదిశను నిర్ణయిస్తారని అన్నారు. ఈ జనహిత పాదయాత్రలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జులు డిసిసి అధ్యక్షులు పార్టీ బాధ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూషణ్, ఆత్మ చైర్మన్ తోటసత్యం, మున్సిపల్ మాజీ చైర్మన్ అంకం రాజేందర్, రాజురా సత్యం జెడ్పి కో ఆప్షన్ మాజీ సభ్యులు యూసుఫ్ అహ్మద్ ఖాన్, పార్టీ మండల అధ్యక్షులు ధోనికేని దయానంద్ పాల్గొన్నారు

### కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకే జనహిత పాదయాత్ర

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంనర కాలంలో గత ప్రభుత్వం ఖజానాల్లోటున్న ప్రజా సంక్షేమ పథకాలను అమలుపరచిన దిశలో పథకాలాన్ని ప్రజలకు చేరుతున్నాయా లేదా అన్న సందేశాలతో పాటు పార్టీ శ్రేణుల్లో కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు పార్టీ అధిష్టానం ఏర్పాటుచేసిన జనహిత పాద యాత్ర అదిలాబాద్ పార్లమెంట్ స్థానంలోని ఖానాపూర్ నియోజకవర్గం లో ఏర్పాటు చేయడం హర్షనీయమని శాసనసభ్యులు బొజ్జు పటేల్ అన్నారు కార్యక్రమం విజయవంతంకి కార్యకర్తలంతా పూనుకోవాలని ఎమ్మెల్యే కోరారు

---

### ఎలుగు బంటి దాడిలో గాయ పడిన వ్యక్తికి...

# రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేసిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 31(ప్రజాజ్యోతి) :** గురువారం జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా తన ఛాంబర్ లో ఇటీవ ల ఓ ఎలుగుబంటి దాడిలో గా యపడిన ఆదివాసీ కొలం గిరి జ నుడికి రూ 50 వేల ఆర్థిక సహాయం చెక్కు ను అందజేశారు. ఇటీవలే గత మే నెలలో ఎలుగుబంటి దాడిలో గాయ పడిన వాఘాపూర్ గ్రామానికి చెందిన చాకటి దేవ్ రావ్ %ం/శీ% జైతు కీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అదనపు కలెక్టర్ శ్యామల దేవి ల చేతుల మీదుగా రూ 50, 000/-లు ముఖ్యమంత్రి సహాయనిది కింద మంజూరు అయ్యాయి. అయితే ఈ ఆర్థిక సహాయం చెక్ ను బాధితుడికి అందజేశారు. యాభై వేల రూ పాయల చెక్ ను తీసుకున్న బా ధితుడు చాకటీ. దేవ్ రావ్ మా ట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్థులు భూపెల్లి శ్రీధర్,కుదురుపాక సురేష్, మర్సు కోల అశోక్,మర్సుకోల గౌతమ్, గోస్కూరి రాజేందర్, చాకటి రాము పాల్గొన్నారు.



# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కౌటాల సిఐ సంతోష్ కుమార్



**సిర్పూర్ టౌన్, జూలై 31(ప్రజాజ్యోతి) :** సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కౌటాల సిఐ సంతోష్ కుమార్ అన్నారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ఆచెల్లి గ్రామ పంచాయతీ పరిధి కాగజ్ నగర్ కు వెళ్లే మెయిన్ రోడ్ పెద్ద బండ లో సిఐ సంతోష్ కుమార్ పోలీస్ సిబ్బంది తో కలిసి ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు మోసాలు చేసి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. తమకు తెలియని అజ్ఞాత వ్యక్తులు ఫోన్ చేసి వివరాలు అడుగుతే ఎలాంటి వ్యక్తి గత వివరాలు, బ్యాంకు వివరాలు, ఆధార్ వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు చెప్పవద్దని ప్రజలకు సూచించారు. ఫోన్లకు వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని, ఫోన్‌కు వచ్చే ఓటీపీ నెంబర్లు ఎవరికి చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఎపికె ఫైల్స్‌తో, ఎలక్ట్రిసిటీ బిల్ పేరుతో, బ్యాంకు అధికారులమంటూ మీ బ్యాంక్ అకౌంట్ కు లోన్ మంజూరు అయిందనీ, నీఫోన్ నెంబర్‌కు బహుమతి గెలుపొందిందని ఆశలు చూపించి, బ్యాంకు యాప్‌లతో, లింకులతో, వాట్సాప్ గ్రూప్ లలో ఫ్రెండ్స్ రిక్వెస్ట్ లతో, క్రెడిట్ కార్డుల పేరుతో, పోలీస్ అధికారుల ఫోటోలను ఫోన్ నెంబర్లకు లింక్ చేసి పోలీసు అధికారుల అంటూ ఫోన్ చేయడం, రుణమాఫీకి సంబంధించి కాల్ చేసి వివరాలు అడగడం, మొబైల్ ఫోన్లలో పలు మోసాలకు సంబంధించిన యాప్‌లు, పలు ఆన్లైన్ యాడ్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు అకౌంట్లో నుండి డబ్బులు ఖాళీ చేస్తున్నారన్నారు. ఎప్పటి కప్పుడు కొత్త పద్ధతులతో సైబర్ నేరాలకు పాల్పడు తున్నారన్నారు. డిజిటల్ పేమెంట్ల విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు. పిల్లలకు ఫోన్లు ఇచ్చినప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. సైబర్ మోసాలకు సంబం ధించి ఎలాంటి అనుమానం వచ్చిన సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంక్ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ప్రజలు అవగాహన పెంచుకో వడం ద్వారానే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో సిర్పూర్ (టి) పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## దేవాలయ ప్రతిష్టాపనలో అన్నదానం



**ఖానాపూర్, జూలై 31(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలం లోని గోసంపల్లి గ్రామ హనుమాన్ మందిర్ లో నూతన ద్వజాస్తంభం అధిరోహన ఏర్పాటు కార్యక్రమం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యం లో జరిగింది ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు బొమ్మేల శంకర్ కుటంబం అన్న దాతకాగా నామెడ ధర్మరాజు లడ్డు గుగ్లవత్ సురేష్ ధ్వజాన్ని బహుకరించారు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామ వీడీసీ సభ్యులు టేకు గంగారం మోతె రాజేశ్వర్ నవీన్ శ్రీనివాస్ అమంద, సంతోష్ బోడికె రజెష్వెర్ నవీన్. శివ . నూనె నర్సింగరావు భూక్యా సురేష్ పాల్గొన్నారు.

## చించోలి బి శివారులో జిల్లా కోర్టు భవనానికి భూమి కేటాయింపు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 31(ప్రజాజ్యోతి) :** జిల్లా కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అధికారులు కేటాయించారు. సారంగాపూర్ మండలంలోని చించోలి.బి గ్రామ శివారులో 6.32 ఎకరాల భూమిని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించారు. గురువారం ఈ స్థలాన్ని రెవెన్యూ, న్యాయ శాఖాధికారులు కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో డిఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక, ఆర్డీఓ రత్నాకళ్యాణి, తహసిల్దార్ శ్రీదేవి, ఇతర న్యాయ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

### - సాధనబోయిన కృష్ణ, మాజీ సర్పంచ్ చెన్నూరు



**చెన్నూరు, జూలై 31(ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని చెన్నూరు మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం రోజున బిఆర్ఎస్ నేతలతో కలిసి చెన్నూరు ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీలలా బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం ఆలస్యం చేస్తే ఊరుకోబోమని, త్వరగతిన 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోపాటు, ఖాళీగా ఉన్న మూడు మంత్రి పదవులకు బీసీ సామాజికవర్గానికి కేటాయించాలని కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తుమ్మ రమేష్, కొప్పుల రవీందర్, ఎండీ నయాబ్, జడల మల్లేష్, వెంకటరాజంతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్ష షా



**బజార్హత్నూర్ జూలై 31(ప్రజాజ్యోతి) :** బజార్ హత్నూర్ మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పిఏసిఎస్) గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం బజార్ హత్నూర్ మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సహకార కేంద్రాన్ని సందర్శించి, ఎరువుల సరఫరా పై పరిశీలించారు. ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను.రశీదు బుక్, స్టాక్ రిజిష్టర్, ఎరువుల గోదాం లను పరిశీలించారు. యూరియా ప్రతి రైతుకు ఎన్ని బస్తాలు యూరియా ఇచ్చుచున్నారో పరిశీలించి వారి భూమి వివరాలను తనిఖీ చేసిన అనంతరం గోదాంలో ఎరువులు తనిఖీ చేశారు. యూరియా 26 టన్నులు అందుబాటులో ఉన్నాయని, ఈ రోజు 52 మందిరైతులు యూరియా తీసుకెళ్లారని గోవర్దన్ స్టాక్ అసిస్టెంట్. చైర్మన్ వెంకన్న. కలెక్టర్ కు వివరించారు.కలెక్టర్ మాట్లాడుతూ. ప్రస్తుత పంట వేసిన రైతులకు పంటకు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయాలని సూచించారు ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణీ చేసినట్లయితే. అట్టి సొసైటీ సిబ్బందిపై వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నారిశక్తి కార్యక్రమంపై పోలీసు అక్కలతో ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల మాట మంతి

### వివిధ పోలీస్ స్టేషన్ల మనోభావాలు వ్యక్తం చేసిన మహిళా పోలీసులు





**ఖానాపూర్ జూలై 31 (ప్రజాజ్యోతి) :** మహిల పోలీసులకు మనం నిబ్బరాన్ని ధైర్యాన్ని పెంపొందించే దిశలో నారిశక్తి కార్యక్ర బాలు ప్రతి బుధవారం జిల్లాలోని పోలీస్ స్టేషన్లో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నారిశక్తి అక్కలతో మాట మంతి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ముఖాముఖి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు మహిళా పోలీసు లలో మరింత ప్రభావితంగా పనిచేయడానికి చేయడానికి కార్యాచరణ రూపొందించారు. నారీ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు ప్రతి బుధవారం పెట్రోలింగ్ 100 కాల్స్ నిర్వహించడం నిర్మల్ జిల్లాలో గత ఆరు నెలలుగా తెలిసిందే పోలీసు అక్కలు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొని తమ అనుభవాలు, విజయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం వారిని ఎంతగానో ప్రభావం కలిగించింది అని డా.జి.జానకి షర్మిల అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ, మహిళ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారుకుటుంబాన్ని ఉద్యోగ బాధ్యతల్ని సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. పోలీసు అక్క, నారీ శక్తి, అనేవి ఎప్పటికీ కొనసాగా లని. ఇవి ఉద్యోగ సంతృప్తిని అందించడమే కాక, పోలీస్ వ్యవస్థలో మహిళల పాత్రను బలోపేతం చేస్తాయి అని పేర్కొన్నారు. సందర్భంగా పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులు డ్యూటీలో తమ అనుభవాలతో పాటు మమ్మల్ని శక్తివంతంగా తయారు చేసిన ఘనత జిల్లా ఎస్పీకి దక్కిందని ప్రశంసించారు ఇందులో సహనాబాను సంధ్య శ్రీలత రాజమణి శివాని తదితరులు అన్నారు.

# నిర్లక్ష్యానికే నిదర్శనమా..?

- చెత్తాచెదారంతో నిండిన బస్టాండు ప్రాంగణం
- మంత్రి ఇలాకాలో సమస్యలతో సతమతమవుతున్న ప్రయాణీకులు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారయంత్రాంగం



**చెన్నూరు, జూలై 31(ప్రజాజ్యోతి) :** మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గ కేంద్రంలో కొత్త బస్టాండు పట్ల ఆర్టీసీ అధికారులు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యం కారణంగా బస్టాండు ప్రాంగణం మున్సిపల్ డంపింగ్ యార్డును తలపిస్తుందనే విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి. కొత్త బస్సులను ప్రారంభించేందుకు స్వయంగా రెండు సార్లు బస్టాండును సందర్శించినా బస్టాండు ఆవరణలో కనీసం శుద్ధి చేయకుండా ఉండడం తీవ్ర విమర్శలకు తావిస్తుండగా, బస్టాండు ఆవరణలో నిత్యం చెత్తా చెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుండడం స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణీకులు చెన్నూరు కేంద్రంగా పక్క రాష్ట్రాలతో పరిసర ప్రాంతాలకు తరలివెళ్తా చెన్నూరు బస్టాండు దుస్థితిని, సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని గూర్చి వారి ప్రాంతాల్లో కథలు కథలుగా చెప్పుకుంటున్నారని, బస్టాండు ప్రాంగణంలోనే పందుల సంచారంతో పాటు వర్షపు నీరు నిలిచి బురదమయమవుతుందని, గత కొద్ది నెలలుగా మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాంకు గుంత తీసి, పూడ్చకుండానే వదిలివేయడంతో సెప్టిక్ ట్యాంకు వాహనాన్ని బస్టాండులోనే పార్కింగ్ చేస్తుండగా ప్రయాణీకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికే పట్టణ కేంద్రంలో వ్యాధులు ప్రబలుతుండగా, సమీప ప్రజలు సైతం ఆర్టీసీ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, సంబంధిత అధికారులు చెన్నూరు బస్టాండులో ప్రయాణీకులు పడుతున్న అవస్థలపై దృష్టి సారించి బస్టాండు ఆవరణలో శుద్ధి చేయించడంతో పాటు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### డిపో చేయడం దేవుడెరుగు ముందు శుద్ధి చేయండి



నిత్యం చెత్తా చెదారంతో నిండిపోయి ఉండే చెన్నూరు బస్టాండు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కొత్త బస్సులను ప్రారంభించేందుకు రెండు సార్లు బస్టాండును సందర్శించినా డంపింగ్ యార్డులా తలపిస్తున్న చెన్నూరు బస్టాండులో ప్రయాణీకులు పడుతున్న అవస్థలను గమనించి ఒక్కమాట కూడా మాట్లాడకపోవడం బాధాకరం. చెన్నూరులో బస్సు డిపో ఏర్పాటు చేయడం దేవుడెరుగు కానీ మంత్రి స్పందించి బస్టాండు ప్రాంగణాన్ని శుద్ధి చేయించి, ప్రయాణీకుల సమస్యలు పరిష్కరించాలి.

**బడికెల మధునయ్య, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు**


## నిరుపేద మహిళలకు ఆర్థికతోడ్పాటుకు

# ఏపిఎం మాధవ్ చేసిన కృషి చిరస్మరణీయం

### మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి వసంత శోభ

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 31(ప్రజాజ్యోతి) :** ఇందిరా క్రాంతి పథం ఐకెపి బోత్ మండల ఏపిఎం మాధవ్ నిరుపేద మహిళలకు చేసిన కృషి చిరస్మరణీయమని బోథ్ మండల మహిళా సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు వసంత, శోభ కొనియాడారు. అదిలాబాద్ జిల్లా బోథ్ మండల మ హిళా సమాఖ్యలో గత పది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ పేద మహిళా సంఘాలకు విశేషంగా తోడ్పాటు అందించి ఆర్థికంగా బలోపేతం చేయడంలో ఏపీఎం మాధవ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఏపీఎంల బదిలీలో భాగంగా బోథ్ మండల మహిళా సమైక్య కార్యాలయంలో గురువారం వీడ్కోలు సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబిఓ ఆడిటర్ గంగా ధర్, సీసీలు సంజీవ్, గంగాధర్, లక్ష్మయ్య, వివోఏ రాజు, అకౌంటెంట్ సర్వేశ్వర్, ఆపరేట ర్ అశోక్ లు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి బోథ్ మండల మహిళా సమాఖ్య గ్రామ సంఘాల బలోపేతం కోసం, వివో ఏలు సీసీలు సిబిఓ. కార్యాలయ సిబ్బంది సహకారంతో ఆదిలాబాద్ జిల్లాలోనే బోథ్ మండల మహిళా సమాఖ్యను అభివృద్ధి పథంలో నడిపించినందుకు అభినందించారు. నిరుపేద మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని నిరుపేద మహిళలకు అందించి ఏపీఎం మాధవ్ చేసిన సేవలు చాలా గొప్పవని కొనియాడారు. పాత మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా మండల మ హిళా సమాఖ్య కు అధ్యక్షురాలుగా ఒక అదృష్టంగా భావిస్తు న్నామని, ఏపీఎం మాధవ్ మహిళా సంఘాల బలపేతం కోసం చేసిన సేవలు ఎప్పటికీ మ రిచిపోలేనివని అన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం మాధవ్ మాట్లాడుతూ బోథ్ మండల మహిళా స మాఖ్యలో ఏపీఎంగా గొప్ప అనుభూతిని ఇచ్చిందని, వివో ఏలు, సీసీలు, మండల సమాఖ్య ఓబీలు, గ్రామ సంఘాల ఓబిల కార్యాలయ సిబ్బంది, బ్యాంక్ మిత్రుల సహాయ సహ కారాలతో బోథ్ సెర్ప్ అమలు చేస్తున్న అన్ని పథకాలను నిరుపేద మహిళలకు అందించడంలో సహాయం ఏనాటికీ మర్చి పోలేనివి అని అన్నారు. అనంతరం మండల సమాఖ్య ఓబీలు సీసీలు వివోఏలు బ్యాంకు మిత్రాలు అందరు కలిసి ఏపిఎ మాధవ్‌ను శాలువాతో సన్మా నించి జ్ఞాపికలను బహూకరించి స్వీట్ తినిపించి ప్రేమ అభిమానాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సంజీవ్, గంగాధర్, విజయలక్ష్మి, సుభ ద్ర, పోసాని, శకుంతల, మాజీ ఎమ్మెస్ అధ్యక్షురాలు ప్రేమల, కార్యాలయ సిబ్బంది సర్వేశ్, అశోక్, వివో ఏలు రాజు, శ్యా మ్ రావు, బ్యాంకు మిత్రాలు విజయలక్ష్మి, జ్యోతి, ఆఫీస్ బాయ్ పోశెట్టి, మహిళా వివో ఏలు గంగామణి భాగ్యలక్ష్మి, లక్ష్మి, సవిత, నాగరాణి, సునీత, స్వామి, శ్రీనివాస్, రంజిత్, అలీ పాషా, మధుసూ దన్, మనోహర్, దత్తు, దిక్కు కాశీరాం, పలు గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన సత్కారం

- **పదవీ విరమణ పొందిన ఏఆర్ ఎస్ ఐ జి సంతోష్ రెడ్డి, కాని స్టేబుల్ రాథోడ్ గణపతి**
- **కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా పూలమాలలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి సన్మానం**
- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31(ప్రజాజ్యోతి) :** పోలీసు వ్యవస్థలో సుదీర్ఘకా లం పాటు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వయంగా తన కార్యాలయానికి ఆహ్వానించి కుటుంబ సభ్యుల సవ క్షంలో శాలువా పూలమాలలతో సత్కరించి బహు మతి ప్రధానం చేసి సన్మానించారు. పదవీ విరమణ పొందిన ఇద్ద రు అధికారులు సాయుధ ద ళం లో చురుకుగా విధులు ని ర్వర్తిస్తూ అధికారుల, పలువు రు ఎస్పీలచే ప్రశంసలు పొందిన ఎఆర్ఎస్ఐ జి సంతోష్ రెడ్డి, ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న రాథోడ్ గణపతిలు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ఇద్దరు అధికారులు కుటుంబ సభ్యులతో సంతో షంగా జీవించాలని కోరుకున్నారు. వీలైనంత వరకు వ్యాయామం చాతనైన పనులు చేస్తూ ఆరో గ్యాన్ని కాపాడుకుంటూ ఉండా లని తెలిపారు. ఎలాంటి సహాయ సహకారాలైన జిల్లా పోలీ స్ యంత్రాం గాన్ని సంప్రదించాలని తెలిపారు.

**ఇద్దరు అధికారుల వివరాలు**

జి సంతోష్ రెడ్డి – ఆర్మర్డ్ రిజ ర్వ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. 1989 బ్యాచ్ లో ఆదిలా బాద్ జిల్లా లో పోలీసు కానిస్టేబుల్గా వ్యవస్థలోకి అ డుగుపెట్టి బెల్లంపల్లి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల లో చురు కుగా విధుల నిర్వర్తిస్తూ అధికా రుల ప్రశంసల నందుకున్నారు. 2013 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్గా, 2020 సంవ త్సరంలో అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ గా పదోన్నతి పొందారు. సాయుధ పోలీసు దళంలో క మ్యూనికేషన్ వ్యవస్థ లో ఎ క్కువ కాలం విధులు నిర్వ హించారు. సర్వీసులో తన సే వలను గుర్తించిన అధికారులు సేవా పథకం, ఉత్కృష్ట సేవా పథకాలను అందజేసి గౌర విం చింది. 36 సంవత్సరముల పాటు పోలీసు వ్యవస్థలో వివి ధ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో వివిధ అధికారుల వద్ద విధులు నిర్వర్తించి ఎలాంటి రిమార్కు లు లేకుండా గురువారం పదవీ విరమణ పొందినందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఇరువురు అధికారులకు అభినం దనలు తెలిపారు. రాథోడ్ గణపతి 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్గా పోలీస్ వ్యవస్థలోకి అడు గుపెట్టి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్ల లో విధులు నిర్వర్తించి గురు వారం పదవి విరమణ పొందా రు. ప్రస్తుతం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో నిధులు నిర్వర్తిస్తున్న రాథోడ్ గణపతి కుటుంబ స భ్యుల సమక్షంలో సన్మానించి సాదరంగా సాగనం పారు. అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఏఆర్ డి ఎస్పి కమతం ఇంద్ర వర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టిమురళి, పోలీసు అసోసి యేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిసి కొండ రాజు, సిబ్బంది వామన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నా రు.

# ఆదిలాబాద్ జిల్లాలో నాకా బంది

**నేరాల నియంత్రణకు నాకాబంది నిర్వహణ**

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 31(ప్రజాజ్యోతి) :** సాయంత్రం 5:00 గంటల నుం డి 7:30 వరకు జిల్లాలో పూర్తి గా సరిహద్దుల్లో, పట్టణాల్లో ఏ క కాలంలో పోలీసులు నాకా బంది జిల్లా నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల కు, అక్రమరవాణలకు చెక్ పె డుతున్నారు. 36 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశా రు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు 41 స్వాధీనం చేసుకున్నా రు. టూ టౌన్ పరిధిలో 51 నకి లీ పురుగుల మందు బాటిళ్లు తరలిస్తున్న ఒక కారు స్వాధీ నం చేసుకున్నారు. నిందితుడు నరవాడ రామేశ్వర్ పై కేసు నమోదు చేశారు. జిల్లావ్యా ప్తంగా 15 సరైన



ధ్రువపత్రాలు లేని ద్విచక్ర వాహనాలు స్వా ధీనం చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో అన్ని పోలీసు స్టేషన్ అధికారులు సి బ్బంది నాకా బంది నిర్వహిం చారు. జిల్లాతో మహారాష్ట్ర సరిహద్దుల్లో, అంతర జిల్లా సరి హద్దుల్లో, పట్టణాల్లో వాహన తనిఖీలు నిర్వహించారు. మొ త్తం 20 పోలీస్ స్టేషన్లో పరిధి లో నాకా బంది నిర్వహించారు.




# 4న వికలాంగుల, ఆసరా పెన్షన్ దారుల గర్జన సభ

- **హాజరు కానున్న మందకృ ష్ణ మాదిగ**
- **ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ**

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 31(ప్రజాజ్యోతి) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాది గ ఈనెల 4న ఆదిలాబాద్ జి ల్లా కేంద్రంలో నిర్వహించే విక లాంగుల, ఆసర పెన్షన్ దారుల గర్జన సన్నాహక సదస్సుకు హా జరవుతారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపా రు. ముఖ్య అతిథులు గా ఎ మ్మా ర్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ హాజర య్యే ఈ కార్య క్రమానికి ఎ మ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రానున్నట్లు ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ తెలిపారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో వీహెచ్పీఎస్, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి ప్రేమ్ రాజు మాదిగ, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో,, ఎమ్మార్పీఎ స్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మ ల్లేష్ మాదిగ పాల్గొని, ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల ఆసరా పెన్షన్, ల బ్ధిదారుల గర్జన సన్నాహక సద స్సుకు ముఖ్య అతిథులుగా ఎ మ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆగస్టు 4న జిల్లా కేంద్రంలోని స్థానిక రెవె న్యూ గార్డెన్ కు మధ్యాహ్నం 3 గంటలకు వస్తున్నారని అ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడి 18 నెల లు గడిచిన వికలాంగులకు,



వృద్ధులకు, వితంతులకు, ఒం టరి మహిళలకు బిడి, నేత, గీత, కండరాల క్షీణత వ్యాధిగ్ర స్తులకు పెంచుతామన్న పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్నం దుకు వచ్చే ఆగస్టు 13న హైద రాబాదులో తలపెట్టిన వికలాం గుల, ఆసరా పెన్షన్ దారుల భారీ బహిరంగ సభను జయ ప్రదం చేయాలని, కోసం పెద్ద ఎత్తున జన సమీకరణతో సన్న ద్ధం చేయడం కోసం ఈ సభ జిల్లా కేంద్రంలో జరుగుతుంది కావున, పెన్షన్ లబ్ధిదారులు వేలాదిగా తరలివచ్చి విజయ వంతం చేయాలని ఈ సంద ర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హ క్కుల పోరాట సమితి సీనియ ర్ నాయకులు మహబూబ్, నాందేవ్, కనక కిషన్, షేక్ షేక్ లు, దేవిదాస్, విలాస్, నాందే వ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నా యకులు, పందూరి వినయ్ సాగర్, ఆరెపల్లి గణేష్ , మడి పల్లి మనోజ్ కడదారపు భూ మన్న తదితరులు పాల్గొన్నా రు.

# గిరిజన ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించిన విద్యార్థులు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31(ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్కు చెందిన వ్యవ సాయ కళాశాలకు చెందిన వి ద్యార్థులు గిరిజన ఉత్పత్తుల ప్రదర్శన కేంద్రాన్ని సందర్శించారు. బిఎస్సీ (హాన్స్) వ్యవసాయ మూడవ సంవ త్సరం చదువుతున్న విద్యార్థులు గురువారం డాక్టర్ మంజులత, ప్రొఫెసర్ స్టూడెంట్ ఇంచార్జ్ ఆధ్వ ర్యంలో అకన్షాహాట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిం చబడుతున్న గ్రామీణ గిరిజన ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించారు. స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో జరుగుతున్న వివిధ స్టాల్స్ను సందర్శించి, వివిధ ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ విధానం తదితర వాటిని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రంలో విద్యార్థులు ఎంట్ర ప్రెన్యూర్షిప్ స్కిల్స్ పెంచడం పై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమం ప్రధాన థీమ్ “వోకల్ ఫర్ లోకల్ స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇటు వంటి ఎక్సిబిషన్ ల ప్రదర్శన వల్ల విద్యార్థులకు వివిధ సాంకే తిక, సామాజిక అంశాల పై అ వగాహన పెరుగుతుందని కా ర్యక్రమం ఇంచార్జ్ డా.మంజు లత తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇతర బోధన సిబ్బంది డా.డికుమార స్వామి, డా.జయ చంద్రారెడ్డి, నాగమణి, బోధనే తర సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి ఉపాధ్యాయులకు ఎఫ్ ఆర్ఎస్

**ముఖ గుర్తింపుతో నిక్కచ్చి హాజరు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 31(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శుక్రవారం నుంచి ముఖ గుర్తింపు (ఎఫ్ఆర్ఎస్) అమలు చేస్తున్నట్లు డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థుల పారదర్శకత హాజరు కోసం గత రెండు సంవత్సరాలుగా ఈ విధానం అమలులో వుంది. ఈ ఎఫ్ ఆర్ ఎస్ హాజరు ఉపాధ్యాయుల కూడ నమోదు చేసేలా తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఆప్ ను అప్ డేట్ చేశారు. పాధ్యాయుల సమయపాలన ,విధులను దుర్వినియోగ చేయకుండా ఈ విధానం ఉపయోగం కానుంది.

# మస్కాపూర్ ప్రభుత్వ హైస్కూల్లో పిర్యాదులు, సలహాల పెట్టె ఏర్పాటు



**ఖానాపూర్ జూలై 31(ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ పాఠశాల వెలుగొందుతోంది. మస్కాపూర్ పిఎంశ్రీ ఉన్నత పాఠశాలలో గురువారం వినూత్నంగా పిర్యాదులు, సలహాల పెట్టెను ఏర్పాటు చేసారు. ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు పదవ తరగతి విద్యార్థులచే దీన్ని ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన ఏ సమస్యనైనా తల్లిదండ్రులు, విద్యార్థులు తమ లేఖ ద్వారా తెలుపాలన్నారు. నిర్మాణాత్మకమైన సూచనలతో మరింత పారదర్శకతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, గడప దీప్తి, జోగ్దండ్ లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 30 పోలీస్ యాక్ట్ అమలు

- ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు సభలు ర్యాలీలు నిషేధం
- జులై 31వ తేదీ నుంచి ఆగస్ట్ 31 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు వర్తిస్తాయి
- ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు: ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**కొమరం భీమ్ (జిల్లా క్రైమ్) జులై 31 (ప్రజాజ్యోతి) :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి జులై 31 వ తేదీ నుండి ఆగస్ట్ 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని కొమరం భీమ్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి, ఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావే శాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు .చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అను మతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నూతన రేషన్ కార్డులతో పేద ప్రజలకు ఆహార భద్రత

## కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 31(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ రేషన్ కార్డుల వల్ల పేద ప్రజలందరికీ ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు. తానూర్ మండలానికి గాను 1853 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 2575 రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ సంతోషకరమైన విషయం అని అన్నారు. పేదలకు ప్రతి నెలా బియ్యం అందిస్తున్నందుకు గానూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని అన్నారు. ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, ఇతర అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నవత ఆధ్వర్యంలో కొలంగూడాలో మెడికల్ క్యాంప్

- 30 మంది పేషెంట్లను చూసిన అనంతరం పొలానికి వెళ్లి నిండుగర్భిణీ స్త్రీని పరీక్షించి
- వెంటనే సిర్పూర్ లేదా కాగజ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని అవగాహన కల్పించారు
- అనంతరం సిబ్బందితో కలిసి డ్రై డే చేసిన డా. నవత









**సిర్పూర్ టౌన్, జూలై 31(ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొల్లంగూడలో పి హెచ్ సి లోన్వెల్లి డాక్టర్ నవత ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్లో 30 మందిని పరీక్షించారు. ఫీవర్,బాడీపెయిన్స్, మలేరియా,డయేరియా, స్కిన్ ఇన్ఫెక్షన్ వివిధ నార్మల్ వ్యాధులకు సంబంధించిన వారిని పరీక్షించి ట్యాబ్లెట్లు ఇచ్చామని అన్నారు. దోమలు విపరీతంగా ఉండడం వల్ల ఫీవర్ కేసులు అవుతున్నాయని అన్నారు.దోమలు వ్యాప్తి చెందడం వల్ల వివిధ జబ్బులు వస్తున్నాయని దోమలను నివారించడానికి ఇంటి పరిసర ప్రాంతాన్ని శుభ్రపరచుకోవాలని అన్నారు.అనంతరం పొలానికి వెళ్లి నిండు గర్భిణీ స్త్రీని పరీక్షించి ఆరోగ్యం గురించి అవగాహన కల్పించి వెంటనే సిర్పూర్ లేదా కాగజ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. అనంతరం డాక్టర్ నవత సిబ్బందితో కలిసి ప్రతి ఇంటిని పరిశీలించి నిల్వ ఉన్న నీటిని సిబ్బందితో కలిసి డ్రై చేశారు.అనంతరం వారిని అవగాహన కల్పించారు.నీళ్లు నిలువ లేకుండా చూడాలని, టైర్లలో ప్లాస్టిక్ డబ్బాలలో నీల కుండీలలో, డ్రమ్ముల లో ప్లాస్టిక్ బాటిల్స్ లలో ఉన్న నీటిలో కీటకాలు వ్యాపించి దోమల అడ్డగా మారుతాయని ఈగలు దోమలు ఇండ్లలో ప్రవేశించి మనకు కాటు వేసి రక్తాన్ని పీల్చుకుంటాయని,అవి కాటు వేసి మన రక్తాన్ని పీల్చినప్పుడు చెడు రక్తాన్ని మనకు వదులుతా యని,అదేవిధంగా మనం తినే ఆహారం పై వాలి మన శరీరంలో ప్రవేశించి ఆరో గ్యాన్ని హాని కలిగిస్తాయని అందుకోసమే,మనం పరిశుభ్రంగా ఉండి, ఇంటి ఆవాస ప్రాంతాన్ని శు భ్రం గా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఎం ఎల్ హెచ్ పి ప్రశాంత్,హెల్త్ అసిస్టెంట్ నరసయ్య,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నార్నూర్ మండల రైతు సమస్యలపై కలెక్టర్ సమీక్ష




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31(ప్రజాజ్యోతి) :** నార్నూర్ మండల రైతులతో, వ్యవసాయ అధికారులు,బ్యాం కర్లతో గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్షా నిర్వ హించారు. ఈ సమీక్షలో డీ ఏఓ శ్రీధర్ స్వామి, ఎల్డిఎం ఉత్పల్ సింగ్, ఎంఏఓ కేంద్రే ఆకాష్,నార్నూర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎస్ బి ఐ నార్నూర్ బ్యాంకింగ్ మేనేజ ర్లు, సహకార బ్యాంకింగ్ తాడి హడప్నూర్, టిజిబి భీమ్ పూ ర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నార్నూర్ మండల రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలపై కలెక్టర్ సమీక్షించారు. రైతులకు బ్యాంకింగ్ సౌక ర్యా లను సులభంగా అందుబాటు లో ఉంచడం గురించి చర్చిం చారు. ఆర్థిక స్థాయి ప్రకారం పంట రుణ మంజూరు చేయా లని, ఆగస్టు మొదటి వారం లోపు పంట రుణాలను సకా లంలో పునరుద్ధరించాలని, పంట రుణాల చెల్లింపు కోసం రైతు భరోసా మొత్తాన్ని సర్దు బాటు చేయకపోవడం పై చర్చించారు. రైతులు వడ్డీ వ్యా పారుల నుండి కాకుండా అధి కారిక సంస్థల నుండి రుణాలు తీసుకునేలా అవగాహన క ల్పించాలని నిర్ణయించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా రైతు లతో మాట్లాడుతూ బ్యాంకింగ్ సౌకర్యాల గురించి అడిగి తె లుసుకున్నారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 31(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలు, స్టోర్, ఇంజక్షన్ రూమ్, మందుల గదులను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులను, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాలింతలు, గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసదుపాయాలు అందుబాటులో ఉండేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల ద్వారా హస్తకళలకు ప్రోత్సాహకం

## జాతీయ స్థాయిలో పెంబి మండల ఆస్పిరేషన్ బ్లాక్ కు నాల్గవ స్థానం రావడం గర్వకారణం

## ఆకాంక్ష హాత్ కార్యక్రమ ప్రారంభ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.









**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 31(ప్రజాజ్యోతి) :** మహిళల ఆలోచనలు వెలుగులోకి తెచ్చేందుకు మహిళా సంఘాలు తోడ్పాటునిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆకాంక్ష హాత్ కార్యక్రమాన్ని కలెక్టర్ ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనలను ఎమ్మెల్యేతో కలిసి వీక్షించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో పెంబి మండలంలో చేపట్టిన కార్యక్రమాలకు గాను దేశవ్యాప్తంగా 500 మండలాలకు గాను పెంబి మండలానికి 4 వ ర్యాంకు వచ్చిందని అన్నారు. పెంబి మండలాన్ని ఉత్తమ మండలంగా తీర్చేలా కృషిచేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే పలువురు జిల్లా ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రస్థాయిలో జరగబోవు కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని అందుకోనున్నట్లు తెలిపారు. పెంబి మండలాన్ని ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ మండలం గా మార్చమని అన్నారు. మూడు నెలల పాటు జరిగిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం వల్ల సాధ్యమయింది అన్నారు. పెంబి మండలానికి విద్య, వైద్యం, వ్యవసాయం, పోషణ, సాంఘీక అభివృద్ధి అంశాల్లో మెరుగైన వృద్ధి సాధించామని తెలిపారు. గర్భిణీ స్త్రీ ల నమోదు, డయాబెటిస్ స్క్రీనింగ్, సప్లిమెంటరీ న్యూట్రీషియన్ లలో వందశాతం, పరిపూర్ణత సాధించడంతో పాటుగా భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం, మహిళా సంఘాల రుణాల విషయంలో 94 శాతం పరిపూర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. నీతి అయోగ్ ఆకాంక్ష హాత్ కార్యక్రమం నేటి నుంచి ఆగస్టు 4 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు రోజులపాటు మహిళా సంఘాల హస్తకళలు ప్రదర్శనలతో పాటు, అమ్మకాలు ఉంటాయని చెప్పారు. ఆ తర్వాత ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, నీతి అయోగ్ పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ నకు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. తెండి మండలం ఉత్తమ స్థానంలో నిలిచేందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారు, పెంబి మండల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు అంకితభావంతో పనిచేయడంతోనే ఉత్తమ ర్యాంకు సాధ్యమైందని అన్నారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సొంత కాళ్లపై నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలను ప్రదర్శించారు. పెంబి మండల అధికారులు, అంగన్వాడీలు, ఏఎన్ఎం, ఆశాలు, ఇతర ఫ్రంట్ లైన్ ఉద్యోగులను కలెక్టర్ ఎమ్మెల్యేలు శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు అంబేద్కర్ కలెక్టర్, అదన కలెక్టర్, ఎమ్మెల్యే తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, పెంబి మండల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, మహిళా స్వయం సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.









# 30 పోలీస్ యాక్ట్ అమలు

## ఆగస్టు 1 నుండి 31 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

## ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 31 (ప్రజా జ్యోతి) :** శాంతి భద్రతల పరిరక్షణ దృ ష్ట్యా, జిల్లాలో ఎలాంటి అసాం ఘిక కార్యక్రమాలు, అవాంఛనీ య సంఘటనలు చోటు చేసు కోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణ భంగం కా కుండా, సవ్యంగా కొన సాగిం చడానికి ఆగస్టు ఒకటి నుండి 31 వ తారీకు వరకు జిల్లా వ్యా ప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమ లులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలి యజేశారు. ఈ మేరకు గురు వారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించ రా దని, సన్నాహేలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదా ర్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపా రు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తి గా నిషేధించబడ్డాయని తెలిపా రు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అను మతులు లేవని తెలిపారు. ప్ర చార రథాలు, మైకులు, తదిత ర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదే శాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అ ర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పా టించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నాముందస్తుగా దరఖాస్తు చే సుకొని అనుమతులను పొం దాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘిం చిన వారిపై చట్ట ప్రకారం చర్య లు తీసుకోబడతాయని హెచ్చ రించారు.

# అర్హులైన వారు రేషన్ కార్డు రాలేదని ఆందోళన చెందవద్దు

## రేషన్ కార్డుల పంపిణీ నిరంత ర ప్రక్రియ

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31(ప్రజాజ్యోతి) :** ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న రేషన్ కార్డుల జారీలో ఆరులైన పేదవారికి అంధక పోయినట్లయితే ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ ప్రక్రియ నిరంతర ప్రక్రియని అర్హులైన వారు మళ్ళీ దరఖా స్తులు చేసుకోవాలని జిల్లా కలె క్టర్ రాజర్శి షా, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సూచించారు. గుడిహత్నూర్, బజార్ హత్నూ రు మండలం లోని రైతువేధిక లో గురువారం ఏర్పాటు చేసిన ఆహార భద్రత కార్ధులు పం పిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజక వర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ శాసన స భ్యులు అనిల్ జాదవ్ మాట్లా డుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ ఆన్నారు. ఎవరైనా రేషన్ బి య్యాన్ని అమ్మితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని , ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగ చేసుకోవాలనీ తెలిపా రు.అలాగే కూరగాయలు విరి విగా పండించాలని, ఇంటి ఆవరణలో పలు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తదితర ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారులు ఆడిషన్స్, కొత్త కార్డులు గుడి హత్నూర్ 158, బజార్ హత్నూర్ 160 మంది లబ్దిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్,ప్రజాప్రతినిధులు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, ఎమ్మార్వో కవిత ఎంపిడిఓ, రెవెన్యూ , పౌరసరా ఫరాల శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.